ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలీన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

అక్షరం తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

ADVERSITING HERE

ప్రకటనలకు(అడ్వర్టైస్‌మెంట్స్) కొరకు సంప్రదించండి.

Publisher & Editior:9391690609,office:7893003409

aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

సోమవారం 30, సెప్టెంబర్ 2024 పేజీలు : 4



# పూల జాతర మొదలైంది..

తెలంగాణలో పూల జాతర మొదలైంది. ఈ యేడు విస్తారంగా కురిసిన వర్షాలతో ఎటు చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. భక్తితో బతుకమ్మను పూజించేందుకు సిద్ధంగా ఉన్నాయి. అయితే ఈ పూలు అన్ని కూడా ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి.

**తెలంగాణ పూల జాతర వచ్చేసింది..!**

**ఈ ఏడాది బతుకమ్మ పండుగ డేట్స్ ఇవే..**

తెలంగాణ పూల జాతరకు వేళైంది..తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ ఈ యేడు వచ్చేసింది. ప్రతీ యేటా భాద్రపద అమావాస్య మొదలు ఆశ్వియుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ తొమ్మిది రోజుల పాటూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కనిపిస్తుంది. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు రోజుకో విధమైన బతుకమ్మను పేర్చి పండుగ సంబరాలు జరుపుకుంటారు. చిన్నా పెద్దా వేడుకలలో పాల్గొంటారు. ముచ్చటగా ముస్తాబై బతుకమ్మలు తయారు చేసి అంతా కలసి ఆడిపాడతారు.

2లో..

ఓదెల/ పెద్దపల్లి (అక్షరం న్యూస్)

## అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురి కావొద్దు

- సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన..
- కలెక్టర్ అనుమతితోనే తహశీల్దార్ల పై కేసులు నమోదు చేయాలి..
- రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్ తహశీల్దార్ల బదిలీలపై త్వరలో ఉద్యోగ సంఘాలతో సమావేశం..
- ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం..
- 33 జిల్లాల తహశీల్దార్లతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖాముఖి.



2లో..

## ప్రాణం తీసిన ఆన్ లైన్ లోన్ యాప్

### లోన్ యాప్ వేధింపులకు యువకుడి బలి



హనుమకొండ/భీమదేవరపల్లి/(అక్షరం న్యూస్): ఆన్లైన్ 'లోన్ యాప్' వేధింపులకు యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ముల్కనూరులో ఆదివారం చోటుచేసుకుంది.

# అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురి కావొద్దు..



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్):** హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరిచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, బలోపేతం చేసే దిశగా పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. సామాన్యులకు, రైతులకు మేలు జరిగేలా కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నామని, ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తు చివరి దశకు చేరుకుందన్నారు. షామీర్ పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో ఆదివారం నాడు 33 జిల్లాల తహాశీల్దార్లతో మంత్రిగారు ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలు కాపాడే విషయంలో పేదలకు సహాయం అందించడంలో రెవెన్యూ యంత్రాంగం పనితీరు మరింత మెరుగుపడాలని మరింత వేగం పెరగాలని అన్నారు. ఒక్క అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణలకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సిబ్బంది పూర్తిగా సహకరించాలి, వారి సమస్యలను పరిష్కరించాలి. రెవెన్యూ ఉద్యోగులు మరింత పట్టుదలతో సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు, అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలోను, వారికి సంక్షేమ పథకాలను అందించడంలోను రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమైనది. అందులో తహాశీల్దార్ల పాత్ర అతి ముఖ్యమైనది. ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుంది. ఈ విభాగం సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, ఆకాంక్షలు నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని అన్నారు. ప్రజలు కోరుకుంటున్న దిశలో రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందా, లేదా అని ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఉద్యోగులకు సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే రైతులు, పేదలు, సామాన్యులకు వీలైనంత మేరకు చేయగలిగినంత సహాయం చేయాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా పేదసామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకుంటుంది. వీధి విధానాలు రూపొందిస్తుంది. దానికి అనుగుణంగానే క్షేత్రస్థాయిలో తహాశీల్దార్లు పని చేయాలి.

కలెక్టర్ నుండి అనుమతి తీసుకున్న తర్వాతే తహాశీల్దార్ల మీద కేసులు నమోదు చేసేలా రాష్ట్ర డీజీపితో చర్చించి త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. అలాగే రెవెన్యూ సిబ్బంది కోసం హైదరాబాద్ లో ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

గత ప్రభుత్వం హడావుడిగా మండలాల సంఖ్యను పెంచింది కానీ, దానికి తగినట్టుగా కార్యాలయాలను ఏర్పాటు చేయలేదని, చేసిన వాటిలో మౌళిక వసతులు కూడా ఏర్పాటు చేయలేదని అవసరమేరకు సిబ్బందిని కూడా నియమించలేదని వీటిని దృష్టిలో పెట్టుకుని తహాశీల్దార్ల కార్యాలయాలలో మౌళిక వసతులను కల్పించడంతో పాటు రెగ్యులర్ స్టాఫ్, పదోన్నతులు, కోర్టు ఖర్చులు, అద్దె భవనాలు, అద్దె వాహన బకాయిలతో పాటు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహాశీల్దార్ల బదిలీలపై ఉద్యోగ సంఘాలతో చర్చించి త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ప్రభుత్వానికి అత్యంత కీలకమైనదని ఈ శాఖ బాగా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. దాదాపు ఐదు సంవత్సరాలనుంచి పెండింగ్ లో ఉన్న 300 మంది ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్మెంట్ ఫైళ్లను మంత్రి క్లియర్ చేశారని వెల్లడించారు.

సుదీర్ఘంగా జరిగిన ఈ సమేవేశంలో దాదాపు రెండు గంటలపాటు వివిధ జిల్లాలనుంచి వచ్చిన తహాశీల్దార్లు గత ప్రభుత్వంలో ఎదురైన సమస్యలను వాటి వల్ల ప్రజలు ఎదురుకొన్న ఇబ్బందులను భవిష్యత్తులో ఏ విధంగా చేస్తే బాగుంటుందని పలు అంశాలను ఈ సమావేశంలో ప్రస్తావించారు.

ఈ సమావేశంలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు ఐఏఎస్, ట్రెసా అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు వి. లచ్చి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తెలంగాణ తహాశీల్దార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 29/అక్షరంన్యూస్:** తెలంగాణ రాష్ట్ర నీటిపారు దల'సివిల్ సప్లై శాఖ మంత్రి కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి అనారోగ్యంతోమృతి చెందగా ఆదివారం జరిగిన అంత్యక్రియల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొని నివాళి అర్పించారు పురుషోత్తం రెడ్డి భౌతిక కాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు

## పూల జాతర మొదలైంది..

(మొదటి పేజీ తరువాయి)

బొడ్డెమ్మ మరియు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో సంబరాలు ముగుస్తాయి. అలిగిన బతుకమ్మ ఒక్క రోజు మినహా మిగతా ఎనిమిది రోజులు వైవిధ్యమైన నైవేద్యాలు అమ్మవారికి సమర్పిస్తారు. తీరొక్క పూలను అందంగా స్తూపం, శంఖం, గోపురం ఆకారంలో అమర్చుకుంటారు. బతుకమ్మను ప్రధానంగా తంగేడు పూలు, గునుగు, గుమ్మడి, మందార, బంతి, చేమంతి, అడవి చామంతి, గోరింట, బీర పువ్వులతో పేరుస్తుంటారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10 తేదీ వరకు జరుపుకోనున్నారు.

ఈ యేడు విస్తారంగా కురిసిన వర్షాలతో ఎటు చూసిన అడవి పూలు అందంగా విరబూసి పలకరిస్తున్నాయి. భక్తితో బతుకమ్మను పూజించేందుకు సిద్ధంగా ఉన్నాయి. అయితే ఈ పూలు అన్ని కూడా ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి సమర్పించే నైవేద్యాలకు అనుగుణంగా బతుకమ్మ పేర్లు కూడా ఉంటాయి. సద్దుల బతుకమ్మ చివరి రోజు పోయిరా బతుకమ్మ అంటూ వాటిని నీటిలో వదిలి ఆడవాళ్ళు అమ్మవారికి నమస్కారం నమస్కారం చేసుకొని సద్దులు గా సత్తెను బంగారం గా పలువురు మహిళలకు పంచి పెడతారు.

## ప్రాణం తీసిన ఆన్ లైన్ లోన్ యాప్

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ సభ్యుల వివరాల మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల అనిల్ (29) డిగ్రీ పూర్తి చేసి, ఉపాధి కోసం హనుమకొండలో 6 నెలల క్రితం హోటల్ పెట్టాడు. హోటల్ బిజినెస్ సరిగా నడవక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. గత నెల రోజుల క్రితం మళ్ళీ అప్పు చేసి ముల్కనూరులో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ మొదలుపెట్టాడు. హోటల్ కోసం 12 లోన్ యాప్ లలో సుమారు రూ.9 లక్షల వరకు అప్పులు తీసుకున్నాడు. అప్పులు చెల్లించాలంటూ లోన్ యాప్ వేధింపులు ఎక్కువయ్యాయి. లోన్ యాప్ వాళ్ళు తరచూ ఫోన్ చేసి వేధించేవారని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక, శనివారం అర్ధరాత్రి క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఎర్రజెండాతోనే సకల సమస్యల పరిష్కారం

- కమ్యునిజమే దేశానికి ప్రత్యామ్నాయం.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్.
- హనుమాన్ బస్తి లో సీపీఎం బహిరంగ సభ.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 29 సెప్టెంబర్ /అక్షరం న్యూస్:** సిపిఎం పార్టీ శాఖల మహాసభల సందర్భంగా స్థానిక హనుమాన్ బస్తి లో జరిగిన బహిరంగ సభ కు శాఖ కార్యదర్శి ఎన్ ఎస్ రాజు అధ్యక్షతన జరిగింది. ముందుగా సీపీఎం జెండా ను సీనియర్ నాయకులు భూక్యా బాబు ఆవిష్కరించారు. అనంతరం అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్ మాట్లాడుతూ దేశానికే తలనొప్పిగా ఉన్న మతోన్మాద సమస్యలు పరిష్కారం కావాలంటే, అందరూ సమనపైన సమాజంలో ముందుకు సాగాలంటే ఎర్ర జెండా వల్లనే సాధ్యమని ఆయన అన్నారు. కమ్యునిజం పని అయిపోయిందని, ఎర్ర జెండా ఎక్కడా లేదని, ఎన్నికల్లో ఇక పని అయిపోయిందని, అన్నటువంటీ నోర్లు మూసుకొని విధంగా నేడు ఎర్ర జెండాను శ్రీలంక లో ఎగురవేసి దేశానికి తలమానికంగా నిలిచిన చరిత్ర నేడు ఉందని అన్నారు. అనేక సమస్యలు , సంక్షోభాలు ఎదుర్కొంటూ ప్రజల పాలన ప్రజాస్వామ్య యుతంగా చేయలేని స్థితి లో ఉన్నటువంటి వ్యవస్థలో మార్పు రావాలని కోరుకున్న జనం నేడు ఎర్ర జెండా వైపు చూసి అధికారం కట్టబెట్టారని అన్నారు. ఏనాటికైనా దేశానికి ప్రత్యామ్నాయం ఎర్ర జెండా ఒక్కటే నని తెలిపారు. భారత దేశ భవిష్యత్ కార్యాచరణ కు మార్క్సిజం అనేది దిక్సూచిగా నడుస్తుంది అన్నారు. సకల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎర్రజెండా కు ప్రజలు బ్రహ్మరథం పట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు. దోపిడి కి వ్యతిరేకంగా ప్రజానీకం ఐక్యంగా ఉద్యమాలు నిర్మించాలని అన్నారు. ప్రజా ప్రజా పాలన పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల కాలంలో సంక్షేమ పథకాలను ప్రజల్లోనికి తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం కారణంగానే ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు అన్నారు. మాయ మాటలతో కాలయాపన చేయడానికిచూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, తిరగబడ్డ తెలంగాణ గా మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలనీ పిలుపునిచ్చారు. ఈ సభలో సీపీఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, సూరమ్ ఐలయ్య, వై వెంకటేశ్వరరావు, గిగులోత్ సక్రం, రాజ్ కుమార్, వాణి, హరి, గిరి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.






## బాలుసాని మణిదిప్‌కి డా.బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న పురస్కారం




**ఓదెల /పెద్దపల్లి సెప్టెంబర్ 29(అక్షరం న్యూస్):** తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాలసాని మణిదీప్ కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవారత పురస్కారం సందర్భంగా కరీంనగర్ జిల్లాలో జనసైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన సేవ పురస్కారాల్లో భాగంగా తెలంగాణ డెంటల్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాలుసాని మణిదిప్ కి డా.బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న పురస్కారం లభించింది.ఈ సంవత్సరం టి డి ఏ ఎస్ ను స్థాపించి ఉచిత డెంటల్ క్యాంపులు నిర్వహించారు.దీనికి గాను ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పటికే బాలుసాని మణిదిప్ వేక్ అప్ తెలంగాణ అవార్డు రాగా ఇది రెండో అవార్డు, కాగా బాలుసాని మణిదిప్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువ నాయకుడుగా దంత రంగంలో మంచి గుర్తింపు పోందారు. ఈ సందర్భంగా బాలుసాని మణిదిప్ మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న పురస్కారం రావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.రాబోయే రోజుల్లో ఉచిత డెంటల్ క్యాంపులు తో పాటు మరికొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నాని ,ఈ అవార్డును తన తల్లిదండ్రులకు అంకితం చెస్తున్నానని అన్నారు.

## ఆళ్ల సుమన్ రెడ్డి దంపతులకు సన్మానం



**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 29(అక్షరం న్యూస్):** పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి దంపతులను సుమన్ రెడ్డి బాల్య మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా రివార్డు స్వీకరించిన వంగ శ్రీనివాసులు సన్మానించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆళ్ల సుమన్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు అదేవిధంగా నాతోటి మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అందరి సహకారంతో నాకు బాధ్యత వచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో రెడ్డి నవీన్ ఆళ్ల దేవేందర్ రెడ్డి వంగ కుమారస్వామి ఆళ్ల సురేందర్ రెడ్డి రాగిడి మహేందర్ రెడ్డి. యుగంధర్ గుల్లపల్లి రాజేందర్ ఆళ్ల తిరుపతిరెడ్డి వేణు పవన్ కుమార్ చిట్టిబాబు సరే ఉత్తమ్ రెడ్డి శ్రీనివాస్ తో పాటు బాబు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 29/అక్షరం న్యూస్:**ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని బిసి సంక్షేమ బాలికల వసతి గృహం ఆ వరణలోఆదివారంబతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారువసతి గృహ బాలికలు ఉదయాన్నే లేచి ముస్తాబై రకరకాల పువ్వులతో బతుకమ్మ ను పేర్చి బతుకమ్మ,బతుకమ్మ ఉయ్యాలో అని ఆ డుతూపాడుతూసంబరాలుచేసుకున్నారు ఈ కార్యక్రమంలో రాధస్వప్న, నస్రీన్ తో పా టు బాలికల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది




**- ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి**

**- పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా హాజరైన మండల విద్యాధికారి: ఎ వెంకటేశం**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 29/అక్షరం న్యూస్:** సమాజాభివృద్ధిలో ఉపా ధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని గౌరవం గా పదవీ విరమణ పొందడం గొప్ప అదృష్ట మని మండల విద్యాధికారి ఎ వెంకటేశం అన్నారు ఆదివారం పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాలులో ఏ ర్పాటుచేసిన ప్రాథమికోన్నత పాఠశాల రు ద్రారం ప్రధానోపాధ్యాయుడు పడిగల గోవ ర్ధన్ గుప్తా ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది విద్యా ర్థులను ఒక ఉన్నత స్థాయికి తీసుకువ చ్చేందుకు అహర్నిశలు కృషిచేసి పదవీ విర మణ పొందడం సంతోష దగ్గ విషయమనీ అన్నారుపదవీవిరమణపొందినఉద్యోగులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాల ని పిలుపునిచ్చారు సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని ఆ యన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స ముద్రాల శ్రీనివాసరావు వడ్డే వెంకటేశ్వర రావు పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ గౌరవ అధ్యక్షుడు మహమ్మద్ షఫీయుద్దీన్ వరా ల ఆంజనేయులు పట్లోళ్ల శ్రీనివాస్ నాగం నాగరాజు ఎం నరేష్ నాయిని వినయ్ కు మార్ మామిడి రమేష్ కుమార్ ముఖిద్ సిద్ధికి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకుడు 'రామలక్ష్మణులు' లేనిలోటు తీర్చలేనిది





**- సంస్మరణ సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 29 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :** ప్రజాసేవకు అంకితమై వారి కస్టాలు, ఇబ్బందులు తీర్చేందుకు నిరంతరం శ్రమించే వ్యక్తి రామలక్ష్మణులని, అలాటి ప్రజానాయకున్ని కొత్తగూడెం పట్టణం కోల్పోవడం బాధాకరమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ ప్రముఖులు, ప్రజానాయకుడు రామలక్ష్మణులు సంస్మరణ సభ కొత్తగూడెం క్లబ్బులో ఆదివారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన అయన రామలక్ష్మణులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్మరణ సభలో అయన కూనంనేని మాట్లాడుతూ ప్రజాహితం కోరుకొని అందుకోసం అనునిత్యం శ్రమించేవారు అరుదుగా ఉంటారని అలాంటి వ్యక్తుల్లో రామణలక్ష్మణులు ఒకరని, కుటుంబ భాద్యతకంటే సమాజ శ్రేయస్సుకే ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తి రామలక్ష్మణులని, అయన లేనిలోటు తీర్చలేనిదని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకుడు:ఆలే భాస్కర్

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 29/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బిజెపి చేపట్టినసభ్యత్వ నమోదు కార్యక్ర మానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నా యకుడు ఆలే భాస్కర్ రాజు ముఖ్యఅతి థిగా పాల్గొన్నా రు బిజెపి సభ్యత్వ కార్యక్ర మాన్ని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు అనంతరంబిజెపి సీనియర్ నాయకుడు వంగపల్లి కాశీనాథ్ గుప్తా సతీ మణి మృతిచెందినషయం తెలుసుకొని అ తని ఇంటికివెళ్లి పరామర్శించారు అనంత రం బిజెపి నాయకుడు వంజరిగణేష్ అనా రోగ్యంగా ఉన్నట్లు తెలుసుకొని అతని ఇం టికి వెళ్లి పరామర్శించారు బిజెపి సీనియర్ నాయకులు వంగపల్లి నాగభూషణంగుప్తా ఇంటికి వెళ్లి బిజెపిపార్టీకి అవసరమేరకు తమసూచనలు సలహాలు ఇవ్వవలసింది గా కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయ కుడు బత్తిని దేవేందర్



గంగారెడ్డి జిల్లా జ నరల్ సెక్రెటరీ రవీందర్ రావు అసెంబ్లీ కన్వీ నర్ లింగారావు జిల్లా ఉపాధ్యక్షుడు హను మండ్లుమండల అధ్యక్షుడు పెదేడ్ల నర్సిం లు పట్టణ అధ్యక్షుడు యం సతీష్ జనరల్ సెక్రెటరీ నరేష్ పికే సంతోష్ రెడ్డి శ్రీను బీజే వైఎం పట్టణ అధ్యక్షుడు కుచులకంటి శంక ర్ నాయకులు ప్యాలాల రాములు పండరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కుట్రలో భాగంగానే మంత్రి ఇంటిపై ఈడి రైడ్స్..

**- ఏ దాడులకు భయపడేది లేదు..**
**- కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం అధ్యక్షులు సురిగి రాములు**
**- కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీహెచ్ఎస్ చైర్మన్ గుండాల ఎల్లయ్య.**





**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 29 (అక్షరంన్యూస్):** తిరుమలా యపాలెం: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని,అదే విధంగా కాంగ్రెస్ నేతలను రాజకీయంగా అణగదోక్కాలనే లక్ష్యంతో మోడి తమ మోకాలి సంస్థలైన ఈడి తో దాడులు చేయిస్తుంది కాంగ్రెస్ నాయకులు గౌడ సంఘం అధ్యక్షులు సుడిగు రాములు, కాకరవాయి మాజీ జడ్.పి.హెచ్.ఎస్ చైర్మన్ గుండాల ఎల్లయ్య అన్నారు.రాష్ట్రంలో బలమైన రాజకీయ నాయకుడు, రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీద ఈడీ అధికారులు దాడులు నిర్వహించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భయపెట్టాలని మోడి, కేసిఆర్ ఇద్దరు కలిసి కుట్ర పన్నుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు.ఇలాంటి దాడులు మంత్రికి కొత్తమి కాదాని, ఎన్నికల సమయంలో కూడ కావాలనే దాడులు నిర్వహించి, ఇబ్బందులు పెట్టి, భయభ్రాంతులకు గురి చేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్టారని గుర్తు చేశారు. మోడి,ఈడి,బోడీలకు భయపడేది లేదని స్పష్టం చేశారు. ఇద్ధరి రహస్య మిత్రుల కలిసి ఆడే ఆటను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని..వారు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి, పార్టీ శ్రేణుల నుంచి తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు

# ఎమ్మెల్యేను కలిసిన డాక్టర్ బైరెడ్డి అనుషా రాజేందర్ రెడ్డి



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 29(అక్షరం న్యూస్)** పెద్ద కొమిర గ్రామానికి చెందిన ప్రభుత్వ డాక్టర్ల అయినా బైరెడ్డి అనుష రాజేందర్ రెడ్డిలు ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు ఈ సందర్భంగా ఇద్దరు డాక్టర్లకు శుభాకాంక్షలు తెలియజే. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి నూతనంగా విచ్చేసిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ అనుష రెడ్డి మరియు గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్లో ఆర్తో గా విధులు నిర్వహిస్తున్న బైరెడ్డి రాజేందర్ రెడ్డి ఇద్దరు డాక్టర్లు ఎమ్మెల్యే విజయ రమణారావు అభినందించారు ఈ సందర్భంగా డాక్టర్ అనూష రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు సేవ చేయడానికి అవకాసం రావడం సంతోషకరమని అనుష రాజేందర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి సూత్రాల రవి ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పరామర్శ

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 29 (అక్షరం న్యూస్)**



ఓదెల మండలంలోని లంబాడి తండ గ్రామానికి చెందిన గుగులోతు రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం లంబాడి తండా గ్రామానికి వెళ్లి మృతురాలు ఫోటో పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరచు వారికి మనోధైర్యాన్ని కల్పించారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి ఇరవేన శంకర్ తండా ఉపసర్పంచ్ నిమ్మ నాయక్ సింగిల్ విండో డైరెక్టర్ పర్శినాయక్ రాజేశం రాపర్తి మల్లేశం తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్‌ని సందర్శించిన టీబీజీకేఎస్ నాయకులు

**- గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్లోని ఏసీలను వెంటనే ప్రారంభించాలి.**
**- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ రుద్రంపూర్/ 29 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సింగరేణిలో రికాగ్నైజ్డ్ యూనియన్ గా ఉన్నప్పుడు కార్మికులు చిన్న ఫంక్షన్ చేసుకోవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారని ఏసీ హాళ్ళలో ఫంక్షన్ కొత్తగూడెం వరకు వెళ్లవలసి వచ్చేదని జిఎం గారితో మాట్లాడి గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్ కు ఏసీలు శాంక్షన్ చేపియడం జరిగింది. కానీ పని కంప్లీట్ అయిన వాడుకోవలోనికి తీసుకురాలేదు. కావున వెంటనే జీఎం గారు స్పందించి గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్ లోని ఏసి లను వాడకంలోనికి తీసుకురావాలని కోరడం జరుగుతుంది. గత సంవత్సరానికి డిసెంబర్లో ఎన్నికైన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వారు గుర్తింపు పత్రాలు తీసుకోవడానికి తొమ్మిది నెలలు గడిచింది ఇప్పటివరకు కార్మిక సమస్యలను పట్టించుకోవడం మానేశారు. ఇచ్చిన హామీలన్నీ మారిచారు. 33% ప్రఫిట్ లో షేర్ అమౌంట్ ఇప్పిస్తామని 16.9% ఇప్పిస్తున్న సంఘాలు. గౌతపూర్ కమ్యూనిటీ హాల్ ని సందర్శించిన టిబిజికేఎస్ నాయకులు కాగితపు విజయకుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## ఏడుపాయల వనదుర్గ మాత అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 29/అక్షరంన్యూస్:** వెల్లుట్ల పెట్ గ్రామానికి చెం దిన కాంగ్రెస్ కార్యకర్త నరేందర్ అమ్మవారి కి మొక్కుతీర్చుకున్న సందర్భంగా ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీనా యకులు కార్యక్రమానికి హాజరై అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కా ర్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్మన్ కుడు ముల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నా యకుడు వెంకట్ రామ్ రెడ్డి మాజీ జెడ్ పి టి సి సామెల్ మాజీ సొసైటీ అధ్యక్షుడు సా యిలు తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి వెల్లుట్ల మాజీఎంపిటిసి గంటసాయిలు తదితరులుపాల్గొన్నారు

## మస్జిద్ లో మైక్ దొంగతనం చేసిన వ్యక్తి అరెస్టు : రిమాండ్‌కు తరలింపు

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 29/అక్షరం న్యూస్:**ఎల్లారెడ్డి పట్టణంలోని ఉ స్మానియా మజీద్ నందు మైక్ పుంగిలను దొంగలించిన భిక్నూర్ గ్రామానికి చెందిన కోడెనోళ్ల రాజును అరెస్టుచేసి రిమాండ్ కి తరలించినట్లు ఎల్లారెడ్డి ఎస్ ఐ మహేష్ తెలిపారు.

